Namasthe Telangana Dt 13/05/16.

# బేగంపేట - రసూల్‌పురకు బైపాస్‌రోడ్



బేగంపేటలో పర్యటిస్తున్న హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ ఎం. మహేందర్‌రెడ్డి

**కేటీఆర్ ఆదేశంతో..అధికారుల స్పందన**
**ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా తాత్కాలికంగా ఏర్పాటు**

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : పంజాగుట్ట, అమీర్‌పేటల నుంచి సికింద్రాబాద్ వెలుతుంటే ట్రాఫిక్ చుక్కలు చూపిస్తోంది. ఈ మార్గంలో బేగంపేట -- రసూల్‌పుర మధ్య వాహనాల రద్దీలో చిక్కుకుపోవాల్సిందే. మెట్రోకారిడార్.. స్టేషన్ల నిర్మాణంతో ఈ మార్గంలో ప్రయాణమంటేనే జంకే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఇక్కడి బేగంపేట విమానాశ్రయం నుంచి రసూల్‌పుర జంక్షన్ మధ్య బైపాస్‌రోడ్‌ను నిర్మించబోతున్నారు. మంత్రి కేటీఆర్ సూచనలతో రంగంలోకి దిగిన అధికారులు ఈ మార్గంలో సమస్య పరిష్కారానికి చొరవచూపించారు. గురువారం హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి. జనార్దన్‌రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ ఎం. మహేందర్ రెడ్డిలు బేగంపేట మార్గంలో తనిఖీలు నిర్వహించి, ఏర్పాట్లపై స్వయంగా పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీని పరిశీలించిన వారు..పోలీస్ క్వార్టర్లు కూల్చివేయగా మిగిలిన ఖాళీస్థలంలో, నూతనంగా నిర్మిస్తున్న హెచ్‌ఎంఆర్ కార్పోరేట్ కార్యాలయ సమీపం నుంచి నూతనంగా బైపాస్ రోడ్డును నిర్మించాలని నిర్ణయించారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసే ఈ బైపాస్‌రోడ్డును మెట్రో నిర్మాణ పనులు కొనసాగినంతకాలం వినియోగించుకోవాలని నిర్ణయించారు. ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉన్నంత కాలం రసూల్‌పుర జంక్షన్ నుంచి మినిస్టర్‌రోడ్‌మార్గంలో కుడివైపుకు వాహనాలు మళ్లడాన్ని నిరోధించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి రసూల్‌పుర కూడలి వరకు చెడిపోయిన రోడ్డుమార్గాన్ని.. మ్యాన్‌హోళ్లను మరమ్మత్తులు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు కోరారు. వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ట్రాఫిక్ మార్షల్స్‌ను నియుక్తిచేయాలని, ట్రాఫిక్ మళ్లింపులపై వాహనాదారులకు అవగాహన కలిగేలా..బోర్డులు.. సిగ్నళ్లు ఏర్పాటు చేయాలని, పునాదులు పూర్తయిన వెంటనే బ్యారికేడ్లను తొలగించి మరోచోట పునాదులు వేసుకోవాలని ఎల్‌అండ్‌టీకి సూచించారు. హైదరాబాద్ అడిషనల్ పోలీసు కమిషనర్ (ట్రాఫిక్ ) జితేందర్, ఎల్‌అండ్‌టీ ఎండీ శివానంద నింబార్గి, జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజినీర్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్, వాటర్‌బోర్డ్ డైరెక్టర్ రామేశ్వర్‌రావు, హెచ్‌ఎంఆర్ ఎస్ఈ మల్లికార్జున్ తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.